సమ్మెను విజయవంతం చేయాలి

ఖైర్‌గూడ ఓబీ కార్మికులతో మాట్లాడుతున్న నాయకులు

రెబ్బెన, ఫిబ్రవరి 13: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గోలేటిలోని కైరిగూడ ఓబిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సమ్మె కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం కార్మికులు, రైతుల హక్కులను కాలరాసేలా నల్ల చట్టాలు తీసుకొచ్చి కార్పొరేట్లకు బానిసలను చేయాలనే ప్రయత్నాలు ముమ్మరం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తూ రిజర్వేషన్లు లేకుండా చేసే కుట్రలు చేస్తున్నదని, కోల్ ఇండియాలో హైపవర్ కమిటీ వేతనాలు చెల్లిస్తుండగా, సింగరేణి ఓబీలలో అమలు చేయకుండా కార్మికుల పొట్టలు కొడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబాల ఓదెలు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

హై పవర్ కమిటీ వేతనాలు అందించాలి..

సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియాలో అమలవుతున్న విధంగా హై పవర్ కమిటీ వేతనాలు అందించాలనీ జేఏసీ నాయకులు బయ్య మొగిలి, రాయిళ్ల నర్సయ్య డిమాండ్ చేశారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో ఏరియా ఎస్‌వోటూ జీఎం మచ్చగిరి నరేందర్‌కు మంగళవారం సమ్మె నోటీసు అందించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు చల్లూరి అశోక్, కొయ్యడ సాగర్ గౌడ్, తిరుపతి, సుధాకర్ ,లచ్చులు, రాజశేఖర్ ఉన్నారు.

సమ్మె నోటీసు..

కౌటాల, ఫిబ్రవరి 13 : దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా ఈ నెల 16న పంచాయతీ సిబ్బంది సమ్మెలో పంచాయతీ వర్కర్స్ మంగళవారం ఎంపీవో మానికకు సమ్మె నోటీసును అందచేశారు. ఈ సందర్భంగా ఆ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు జాడే మోరేశ్వర్ మాట్లాడుతూ.. మోడీ కార్పొరేట్ మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఈ సమ్మె చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత్ బంద్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్‌షీట్ ప్రకటిస్తూ ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని కార్మికులకు సూచించారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ వర్కర్స్ జిల్లా ఉపాధ్యక్షుడు మోర్లె నగేశ్, మండల అధ్యక్షుడు ఇప్ప ప్రకాశ్, ఉపాధ్యక్షుడు శంకర్, నాయకులు రాజారాం, పోషం, శ్రీను, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో బాధ్యతల స్వీకరణ

రెబ్బెన ఫిబ్రవరి 13 : రెబ్బెన ఎంపీడీవోగా శంకరమ్మ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన పరికిపండ్ల శ్రీనివాస్ మంచిర్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. కార్యాలయ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

సఖి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

పెంచికల్ పేట్, ఫిబ్రవరి 13 : మారుమూల గ్రామాల మహిళలు, యువతులు సఖి సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకురాలు శ్రీనిధి అన్నారు. మంగళవారం మొర్లిగూడ జిల్లేడ, అగర్‌గూడ, కమ్మర్గాం, నందిగాం, గుండెపల్లి గ్రామాల్లో సఖి సేవలపై అవగాహన కల్పించారు. వైద్య సేవలు, కౌన్సెలింగ్, న్యాయ, తాత్కాలిక, 181 హెల్ప్‌లైన్ సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హారిక, రఘు అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సహకరించాలి

- కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష



మాట్లాడుతున్న కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 13 : జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సక్రమంగా పాటిస్తూ సహకరించాలని అన్నారు. తుది ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో 4,55,437 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇందులో 2,26,991 మంది పురుషులు, 2,28,416 మంది స్త్రీలు, 30 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారని వెల్లడించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా చేపట్టిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పరిశీలన కార్యక్రమం తమకు బుధవారం ఈవీఎం గోదాములో ఉన్నదన్నారు. కావున రాజకీయ పార్టీల ప్రతినిధులు బుధవారం ఉదయమే రావాలని, అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల కోసం సహాయక పోలింగ్ కేంద్రాలతో పాటు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతుల్లో సంక్షోభాన్ని నివారించాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 13 : ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతుల్లో ఉన్న సంక్షోభాన్ని నివారించాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఎం గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వైద్య శాంతికుమారి అధ్యక్షతన జిల్లా కమిటీ విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న 3 డీఏలు మంజూరు చేయాలని, సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, సమగ్ర శిక్ష, కేజీబీవీ, యూఆర్ఎస్, గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ, మైనారిటీ, బీసీ వెల్ఫేర్, ఆశ్రమ పాఠశాలల్లోని కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, గెస్ట్ తదితర సిబ్బందికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తూ రెగ్యులరైజ్ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకానికి మెగా డీఎస్సీ నిర్వహణకు నోటిఫికేషన్ విడుదల చేయాలని, పాఠశాలల్లో పారిశుధ్య నిర్వహణకు సిబ్బందిని నియమించాలని కోరారు. మండల కేంద్రంలోని ప్రస్తుత ఉన్నత పాఠశాలలనే 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్'గా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతి కుమారి మాట్లాడుతూ.. ఆర్థిక సంవత్సరం ముగిసిపోతున్నందున ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, గురుకులాల్లో కేర్ టేకర్లను నియమించాలని, కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశానికి ముందు టీఎస్ యూటీఎఫ్, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి సోయం ఇందురావు, హేమంత్ షిండే, రమేశ్, సుభాష్, ఎల్లయ్య, కాంపెల్లి ఉషన్న మహిపాల్, నరేందర్, దుర్గయ్య ముప్పత్రావు, నిరంజన్, నారాయణ, శ్రీనివాస్, మహిపాల్, తులసీరామ్, అన్నిరకాల గురుకుల, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలల సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు బదిలీలు సహజం

- జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు
- బదిలీ జడ్పీ సీఈవోకు సన్మానం

ఆసిఫాబాద్ టౌన్, ఫిబ్రవరి 13 : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. ఆసిఫాబాద్ జడ్పీ సీఈవో రత్నమాల ఆదిలాబాద్‌కు బదిలీ అయ్యారు. కాగా, జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో మంగళవారం ఆమెను బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావుతో కలిసి జడ్పీ చైర్మన్ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగులకు బదిలీలు సహజమని, జిల్లాలో జడ్పీ సీఈవో చేసిన సేవలను కొనియాడారు. ఉద్యోగులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించినప్పుడు ప్రజల్లో ఆదరణ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కార్యాలయ సిబ్బంది తోటజీ, బూరుగూడ మాజీ సర్పంచ్ గాజుల సత్యనారాయణ, గుండి మాజీ వార్డు మెంబర్ మల్లేశ్, శ్రీనివాస్ తదితరులున్నారు →

బదిలీపై వెళ్తున్న జడ్పీసీఈవోను సన్మానిస్తున్న జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు

వైద్యులను నియమించాలి

జైనూర్, ఫిబ్రవరి 13 : జైనూర్ సర్కారు దవాఖానలో వైద్యులను నియమించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవరావ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. వైద్యులు లేక ఏజెన్సీ ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందడంలేదని పేర్కొన్నారు. దవాఖానకు పోతే నర్సులతో వైద్యం చేయించుకోవడం తప్ప వేద్యులు లేని పరిస్థితి అని తెలిపారు. ఈ విషయమై ఆయన కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. మూడు రోజుల్లోగా వైద్యులను నియమిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. దవాఖానలను సందర్శించాల్సిన డీఈవో, తన కార్యాలయానికే పరిమిత్తమయ్యారని మండిపడ్డారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ

ఎన్నికపై తీర్మానం చేస్తున్న అంబేద్కర్ అభిమానులు

బెజ్జూర్, ఫిబ్రవరి 13 : బెజ్జూర్‌లో మంగళవారం అంబేద్కర్ విగ్రహావిష్కరణ మండల కమిటీని ఎన్నికున్నారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న అంబేద్కర్ భవనం ముందు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అభిమానులంతా సమావేశమై కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా జాడి డిగంబర్, సిడం సకారాం, అధ్యక్షుడిగా దుర్గం శంకర్, ఉపాధ్యక్షుడిగా సామల తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా దుర్గం దేవాజీ, కార్యదర్శిగా కొండా రాంప్రసాద్, కోశాధికారిగా కుమ్మరి తిరుపతి, సలహాదారులుగా జావీద్ అలీ ఖాన్, ప్రచార కార్యదర్శి డోంగ్రె ఛత్రుతో పాటు మరో 20 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి దేవాజీ, దుర్గం నారాయణ, కొండగుర్ల నారాయణ, కుమ్మరి పోశన్న, వాసుదేవ్, రవి,గూడ రాకేశ్, జాడి లక్ష్మణ్, గుమ్ముల శ్రీనివాస్, దాగాం ప్రేంప్రసాద్, జుండె కేశవ్ ఆయా గ్రామాల యువకులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

మందుల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న ఏడీఏ రాజుల నాయుడు

పెంచికల్ పేట్, ఫిబ్రవరి 13 : రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఏడీఏ రాజుల నాయుడు అన్నారు. మండలంలోని ఎల్కపల్లి, చెడ్వాయి, గొంట్ల పేట్ గ్రామాల్లోని ఫెర్టిలైజర్ దుకాణాలను మంగళవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్టాక్ నిల్వలు, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతీ గోదాములో ఈపీవోఎస్ ఆధారంగా నిల్వలు ఉండాలన్నారు. ఉన్నత ఆదేశాల మేరకు ప్రతి పది రోజులకోసారి తనిఖీ నిర్వహిస్తామని తెలిపారు. ఆయనతోపాటు ఏఈవో లావణ్య పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం

వాంకిడి, ఫిబ్రవరి 13 : మండలంలోని నవేగూడ పంచాయతీలో మంగళవారం ఉపాధి హామీ టీఏ శ్రావణ్ భూమి పూజ చేసి, నూతన పనులను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదల వలసలను నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయన్నారు. ఉపాధి హామీ కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేట్ శ్రీరామ్, కారోబారి బాలాజీ, హరిదాస్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఫోర్జరీ కేసు నమోదు

దహెగాం, ఫిబ్రవరి 13 : మండలంలోని బోర్లకుంట గ్రామానికి చెందిన సోలులే లక్ష్మణ్‌పై ఫోర్జరీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సనత్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మణ్ తన ఇంటి రిజిస్ట్రేషన్ కోసం పంచాయతీకి చెందిన స్టాంప్ తయారు చేయించడంతోపాటు, కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేశాడు. ధృవపత్రాలను తయారు చేశాడు. జిల్లా రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు వెళ్లి, తన ఇంటిని రిజిస్ట్రేషన్ చేయాలని కోరుతూ సదరు అధికారులకు పత్రాలు అందించాడు. పరిశీలించిన అధికారులు అనుమానం వచ్చి, సదరు పంచాయతీ కార్యదర్శి సౌమ్యను సంప్రదించారు. ఆమె తాను ఎలాంటి ధ్రువపత్రాలు జారీ చేయలేదని తెలుపడంతో రిజిస్ట్రేషన్ నిరాకరించారు. ఈ మేరకు కార్యదర్శి సౌమ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

కౌటాల : ఆపరేషన్‌కు తరలిస్తున్న జేఆర్ సర్కార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 13 : పట్టణంలోని కిమ్స్ మల్టీ స్పెషాలిటీ దవాఖానలో కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్-డాక్టర్ అనిత ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 55 మందికి పరీక్షలు నిర్వహించారు. అందులో 27 మందికి శస్త్ర చికిత్స అవసరమని, లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి సహకారంతో ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామని వారు తెలిపారు. ప్రతీ మంగళవారం నిర్వహించే శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆప్తమాలజిస్టు వసీ, గోపి పాల్గొన్నారు.

50 మందికి పరీక్షలు..

కౌటాల, ఫిబ్రవరి 13 : మండల కేంద్రంలోని జాన్వీ విజన్ కేర్ ఆధ్వర్యంలో కౌటాల, చింతలమానేపల్లి మండలాలకు చెందిన 50 మందికి డీవోఏ సీమ సర్కార్ ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్లు జేఆర్ సర్కార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నారాయణ సర్కార్ తెలిపారు. ఇందులో 26 మందికి కంటి ఆపరేషన్లు అవసరం ఉండగా, వారిని మంచిర్యాల పవన్ నేత్ర వైద్యాలయానికి పంపించినట్లు పేర్కొన్నారు. ప్రతి మంగళవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు, అవసరమున్నవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నేడు జాతర దుకాణాల వేలం

తిర్యాణి, ఫిబ్రవరి 13 : మండలంలోని కన్నెపల్లి పంచాయతీ పరిధి చిన్న అరటిపల్లి అటవీ ప్రాంతంలో సమ్మక్క-సారక్క జాతర ఉత్సవాలను పురస్కరించుకొని జాతరలో ఏర్పాటు చేయనున్న దుకాణాల సముదాయాలకు బుధవారం వేలం వేయనున్నట్లు నిర్వహణ కమిటీ అధ్యక్షుడు వెడ్మ భగవంత్‌రావ్ తెలిపారు. తిర్యాణి మండలానికి చెందిన వారికే ఈ అవకాశం ఉందన్నారు. కమిటీ నిర్ణయించిన ప్రకారం డిపాజిట్లు చెల్లించి, వేలంలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతర నిర్వహణ కమిటీ ఉపాధ్యక్షుడు మార్నేని తిరుపతి, ప్రధాన కార్యదర్శి గుండం రారాజు, కోశాధికారి తులసీరాం తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు

తిర్యాణి : కొలాం గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న రెబ్బెన సీఐ చిట్టిబాబు, ఎస్ఐ రమేశ్

కెరమెరి, ఫిబ్రవరి 13: పంట పొలాలు, అడవుల్లో అక్రమంగా విద్యుత్ తీగలు అమర్చితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ గుంపుల విజయ్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంటల రక్షణ పేరిట, వన్య ప్రాణుల కోసం అటవీ ప్రాంతాల్లో అక్రమంగా విద్యుత్ తీగలు అమర్చి ప్రాణహాని కలిగిస్తే ఊరుకోబోమన్నారు. ఇటీవల పాటగూడ సమీపంలో అటవీ జంతువుల కోసం కరంట్ వైర్ పెట్టడంతో సిడాం మారు మృతి చెందాడని గుర్తు చేశారు. వారి మరణానికి కారకులైన వారిపై కేసు నమోదు చేశామన్నారు.

తిర్యాణి, ఫిబ్రవరి 13 : వన్యప్రాణుల కోసం విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు తప్పవని రెబ్బన సీఐ చిట్టిబాబు, ఎస్ఐ రమేశ్ గిరిజనులను హెచ్చరించారు. పోలీసులు మీకోసంలో భాగంగా మాణిక్యాపూర్ కొలాంగూడ, బుగ్గరామన్న గూడను మంగళవారం సందర్శించారు. వారు మాట్లాడుతూ మండలంలో వన్యప్రాణుల కోసం అమర్చిన విద్యుత్ తీగలకు తగిలి ఎందరో అమాయకులు మృత్యువాత పడ్డ ఘటనలు ఉన్నాయన్నారు. భూపాలపల్లి జిల్లా కాటారంలో విధి నిర్వహణలో కూంబింగ్ నిర్వహిస్తున్న ప్రవీణ్ అనే గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ కూడా మృతి చెందాడని వివరించారు. కార్యక్రమంలో గిరిజనులు,పోలీసులు పాల్గొన్నారు.

వాంకిడి, ఫిబ్రవరి 13 : అటవీ జంతువులను వేటాడేందుకు, పంటల రక్షణ కోసం ఆక్రమంగా విద్యుత్ తీగలు అమర్చితే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని వాంకిడి ఎస్ఐ సాగర్ హెచ్చరించారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలానికి చెందిన గ్రే హౌండ్స్ కానిస్టేబుల్ ప్రవీన్ మృతిపై పోలీస్ కార్యాలయంలో సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాగర్ మాట్లాడుతూ.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఆదివారం కూంబింగ్ ఆపరేషన్‌లో పాల్గొన్న గ్రే హౌండ్స్ కానిస్టేబుల్ ప్రవీన్. పంట పొలాలకు రక్షణగా ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు తగిలి మృతిచెందాడన్నారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడేవారిపై ఐపీసీ 304(2) ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నేరం రుజువైతే పదేండ్ల కఠిన కారాగార శిక్ష, యావజ్జీవ కారాగార శిక్షపడే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే గతంలో వాంకిడి మండలంలో నిటొక్కిగూడ గ్రామంలో ఒక్కరు విద్యుత్ తీగలు తగిలి బలైనట్లు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు దీసుకుంటామని ఎస్ఐ పేర్కొన్నారు.

'పది'లో ఉత్తీర్ణత శాతం పెంచాలి

- ఏసీఎంవోపీ ఉద్ధవ్
- మొగడ్‌ధగడ్, సోమిని, సలుగుపల్లి కాంప్లెక్స్‌ల సమావేశం

మాట్లాడుతున్న ఏసీఎంవో ఉద్ధవ్

కౌటాల, ఫిబ్రవరి 13: ఆశ్రమ పాఠశాలల్లో పదో తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఏసీఎంవో పీ ఉద్ధవ్ అన్నారు. మంగళవారం మొగడ్‌ధగడ్ ఆశ్రమ పాఠశాల హెచ్ఎం నాందేవ్ అధ్యక్షతన నిర్వహించిన మొగడ్‌ధగడ్, సోమిని, సలుగుపల్లి కాంప్లెక్స్‌ల సమావేశం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పాఠశాలల్లో ఆహ్లాదకరమైనా వాతావరణం కల్పించాలని, విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని, విద్యార్థులకు విద్యా క్యాలెండర్ ప్రకారం బోధన చేయాలని, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, లెర్న్ ఏ వార్డ్ ఏ డే కార్యక్రమం అన్ని పాఠశాలల్లో కొనసాగించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఎంజీ గ్రాంట్ నిధులను ఏఏ పనులకు వాడాలో చర్చించారు. రాబోయే పదో తరగతి పరీక్షల్లో ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జీసీడీవో శకుంతల, ఏటీడీవో హుస్సేన్, డీఆర్పీ వామన్, ఎస్సార్పీలు మడావి పోచాని, భిక్షపతి, వెంకటేశం, హెచ్ఎం బుజంగరావు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలి

ట్రాక్ సూట్స్ అందజేస్తున్న అథ్లెటిక్స్ జిల్లా అధ్యక్షుడు కొట్నాక విజయ్ కుమార్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 13 : జాతీయస్థాయి క్రీడల్లో రాణించాలని అథ్లెటిక్స్ జిల్లా అధ్యక్షుడు కొట్నాక విజయ్ కుమార్ అన్నారు. గుజరాత్‌లో జరుగనున్న జాతీయ క్రీడల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులకు ట్రాక్ సూట్స్‌ను డీడీ రమాదేవితో కలసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తమవంతుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి మిన రెడ్డి, అథ్లెటిక్స్ జిల్లా కార్యదర్శి సట్ల శంకర్, కోశాధికారి లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, పీడీలు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల పనులు వేగవంతం చేయాలి

మాట్లాడుతున్న ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్

దహెగాం, ఫిబ్రవరి 13 : హరిత హారం నర్సరీల పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీల్లో బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేసి, విత్తనాలు నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పల్లె ప్రగతిలో చేపట్టిన అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహలక్ష్మి పథకంలో గ్యాస్ కనెక్షన్లకు చెందిన వివరాలను మంగళవారంలోగా ఆన్‌లైన్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీవో కల్పన తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి జాతర

బెజ్జూర్, ఫిబ్రవరి 13 : ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు మండలంలోని సోమిని గ్రామ సమీపంలో ప్రాణమినది ఎర్రబండ రేవు వద్ద సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు మెస్రం రాజారాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు మంగళవారం ఉదయం నుంచి ఆదివాసీ దేవతల పెర్సాపేన్ పూజలతో ఉత్సవాలు ప్రారంభమవుతాని పేర్కొన్నారు. అనంతరం పైడి రాజు, గోవింద రాజుతో పాటు సమ్మక్క-సారలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు భక్తుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

రోడ్లపై ప్లాస్టిక్ వేస్తే చర్యలు

పెంచికల్ పేట్, ఫిబ్రవరి 13 : రోడ్లపై చెత్త, ప్లాస్టిక్ పడేస్తే చర్యలు తీసుకుంటామని ఎంపీవో గంగా సింగ్ అన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్